# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

**తేది: 25 సెప్టెంబర్, 2017.**

రాష్ట్రంలో రేషన్ షాపులను రిలయన్స్, ఫ్యూచర్ గ్రూపులకు అప్పగిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రకటనను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఫెసిలిటేటర్‌గా పని చేయడంలో భాగమే ఈ ఆలోచన. వీటికి విలేజ్ మాల్స్‌గా కూడా నామకరణం చేశారు. ప్రభుత్వ రేషన్ షాపులన్నీ ఇక ముందు రిలయన్స్, ఫ్యూచర్స్ గ్రూపులకు మాల్స్‌గా మారుస్తున్నట్లే. చిల్లర వ్యాపారంలోకి రావాలనుకున్న బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వమే నేరుగా ప్రజాధనంతో దుకాణాలను ఏర్పాటు చేయడమే ఈ నిర్ణయం వెనుక రహస్యం. లక్షలాదిమంది చిరువ్యాపారులను సర్వనాశనం చేసి బడా కార్పొరేట్లకు మార్కెట్ మొత్తాన్ని అప్పజెప్పే ఈ దుష్ట నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపియం పార్టీ డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వ ఈ దుష్ట తలంపును చిల్లర వర్తకులు, రేషన్ డీలర్లు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి